క్లుప్తంగా

108 కలశాలతో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గీతా మందిరంలోగల శ్రీపార్థసారథి స్వామివారి ఆలయంలో శుక్రవారం 108 కలశాలతో స్వామికి విశేష పూజలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం నిర్వహించారు. ధనుర్మాసం 26వ పాశురాన్ని వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరునగరి వెంకటనర్సయ్య, కొత్తూరు రాజా, బాల లీలాకృష్ణ, సత్యవతి, శారద, శ్రీదేవి, శంకర్‌రావు, రాఘవయ్య పాల్గొన్నారు.

కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ఏర్పాట్లు



ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో ఈనెల 12న నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య కోరారు. కళాశాలలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణతో పాటు అదేరోజు ఎస్‌జేకేఎం కళాశాల అధినేత, రిటైర్డ్ హెచ్‌ఎం దండెం సత్యనారాయణరెడ్డి-అలివేలు దంపతులకు సత్కరిస్తామని తెలిపారు. అనంతరం ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మిర్యాల శ్యాం ప్రసాద్, యరబ్రోలు నాగేశ్వరరావు, నాగిరెడ్డి రమేష్, పూర్వ విద్యార్థులు గూడూరు నర్సింహారెడ్డి, కొమ్మూరి శ్రీనివాసరావు, షేక్ నాగుల్ మీరా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తోలకాలు నిలిపివేయాలి

మధిర: మధిర మండలం సిరిపురం, వంగవీడు గ్రామాల మధ్య నిరుపయోగంగా ఉన్న నాగార్జునసాగర్ కాలవ నుంచి అక్రమంగా తీసి తరలిస్తున్న మట్టి తోలకాలను నిలిపివేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి నాగార్జునసాగర్ కాలవను పరిశీలించి మాట్లాడారు. అధికారుల అండదండలతోనే మట్టి తోలకాలు జరుతున్నాయని.. దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తోలకాలను నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు వీరారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్ రెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో నిరుపేద వృద్ధురాలైన వజ్రాల భారతమ్మకు బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, గ్రామస్తులు సతీష్, జయంత్, అంజయ్య, మంగారావు, ఆదినారాయణ, కిరణ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల హరిజన వాడ ప్రాథమిక పాఠశాలకు స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారు తల్లపురెడ్డి అచ్యుత్ విజయల జ్ఞాపకార్థం సౌండ్ సిస్టమ్, నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేశారు. ఎంఈఓ అబ్రహం చేతుల మీదుగా నిర్వహించిన కార్యక్రమంలో స్నేహహస్తాలు ఫౌండేషన్ కోఆర్డినేటర్ కరీముల్లా బాబు, పాఠశాల హెచ్‌ఎం రామ్మోహన్‌రావు, మహాలక్ష్మి, పవన్, రమేష్ పాల్గొన్నారు.

గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రవాస భారతీయుడు బత్తిని కృష్ణచైతన్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు పెంటాల భాస్కర్‌రావు, పెనుగొండ ఉపేందర్‌రావు, చెరుకూరి శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు, తాటికొండ రాము, వేడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి



సత్తుపల్లిరూరల్: రేజర్ల ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు



మధిర బంజారా కాలనీలో ఉత్తర ద్వార దర్శనం..

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పలు ఆలయాల్లో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరారు. ఆయా గ్రామాల్లోని పురవీధుల్లో స్వామిని మేళతాళాలతో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



బోనకల్: స్వామిని ఊరేగింపునకు సిద్ధం చేసిన దృశ్యం



కొణిజర్ల: కోదండ రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు, భక్తులు



కల్లూరు: శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారి ఊరేగింపు



ముదిగొండలో లక్ష్మీనరసింహస్వామిని ఊరేగిస్తున్న భక్తులు



ఎర్రుపాలెంలోని శివాలయంలో..



కారేపల్లి: శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం (సంతగుడి)లో..



సత్తుపల్లిటౌన్: రామాలయంలో..



ఏన్కూరు: గార్లఒడ్డులో..



చింతకాని: మత్కేపల్లిలో స్వామివారి ఊరేగింపు సేవలో భక్తులు



వేంసూరు: కందుకూరులో..

గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

మధిర: పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వై.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కృష్ణాపురం వద్ద ఉన్న ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్యానల్ ఇన్స్‌పెక్షన్ జరిగింది. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బోధన రికార్డులను, విద్యార్థుల ప్రగతి పత్రాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రాములు, చెరుపల్లి శ్రీహరి, మేడేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



గురుకులాన్ని తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

నియామకం..

బీజేపీ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి..

వేంసూరు: వేంసూరు మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని కల్లూరుగూడెం గ్రామానికి చెందిన గొర్ల ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. తనను నియమించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి, సహకరించిన మండల, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



ప్రభాకర్ రెడ్డి

బీజేపీ మహిళా మండల అధ్యక్షురాలిగా మౌనిక

బోనకల్: మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరి మౌనికను బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి తనకు పదవి ఇవ్వడం పట్ల జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



మౌనిక

ఉచిత కంటి వైద్య శిబిరం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం శరత్ మాక్సివిజన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి, బద్రుద్దీన్‌లు మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ చేసిన వారిలో వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల నేత్ర సమస్యలు ఎదురౌతాయని, ముఖ్యంగా షుగర్, బీపి వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్న వారు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో వంద మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆస్పత్రి సిబ్బంది విక్రమ్‌సింగ్, బాషా, ప్రశాంత్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో ప్రజల తాగునీటి కోసం దేవరపల్లి దేవిరెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు సుధాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన తాగునీటి బోరును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామప్రజల తాగునీటి అవసరాలతో పాటుగా గ్రామ పంచాయతీ పరిధిలో నాటిన మొక్కల సంరక్షణకు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు బోరును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీంతో సుధాకర్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రామపెద్దలు నాగసూరారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వీరారెడ్డి, రాంబాబు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి టీజీఐడీసీ చైర్మన్ పరామర్శ

సత్తుపల్లి/కల్లూరు రూరల్: సత్తుపల్లి రాజీవ్‌నగర్‌కు చెందిన నిరంజన్‌రెడ్డి కుటుంబ సభ్యులను టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు శుక్రవారం పరామర్శించారు. అలాగే, ఎస్‌కె సోందుమియా సతీమణి లైలన్‌బీ మృతదేహానికి నివాళులర్పించారు. ఆతర్వాత కౌన్సిలర్ వేములపల్లి పుష్పలత మధు, రావుల రాజబాబును కూడా పరామర్శించారు. కౌన్సిలర్ మట్టా ప్రసాద్‌తో పాటు వేముపల్లి మధు, కాలినేని రాజేష్, కొత్తూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా, విజయ్‌బాబును జాతీయ మానవ హక్కుల సంఘం బాధ్యులు కటుకూరి రత్నతారక, రాజన్న, వినుకొండ శ్రీనివాసరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

మల్లన్నపాలెం మాజీ సర్పంచ్ మృతి

ముదిగొండ: మండలంలోని మల్లన్నపాలెం గ్రామానికి చెందిన కోలేటి శ్రీనివాసరావు(56) గుండెపోటు రావడంతో శుక్రవారం హైదరాబాద్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన 2013–18 వరకు మల్లన్నపాలెం గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారు. ఆయన మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు.

కనీస వేతనాలు చెల్లించాలని నిరసన

వైరా: ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని కోరుతూ.. శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆశాల ఉద్యమానికి సంఘీభావం తెలిపిన రైతు సంఘం జిల్లా నాయకుడు చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ.. ఆశలు చేయాల్సిన పనులతో పాటు ఇతరత్రా పనులు చేయించుకుంటూ చాలీచాలని వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, నాగేశ్వరరావు, రామారావు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి అమల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏన్కూరు: మండలంలోని తిమ్మారావుపేట సబ్‌స్టేషన్ పరిధిలోని శనివారం విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఉమాకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు తిమ్మారావుపేటలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ కోత విధిస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

అన్నారుగూడెం ఫీడర్‌లో..

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తల్లాడ విద్యుత్ ఏఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

బాలికల చదువును ప్రోత్సహించండి

సత్తుపల్లిటౌన్: బాలికల ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ప్రతిరోజు కళాశాలకు పంపించి చదువును ప్రోత్సహించాలని సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.భాగ్యలక్ష్మి అన్నారు. కళాశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రమీల, లలితమ్మ, వనజారాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, జబీనా, సంధ్యారాణి, ప్రియాంక, సౌజన్య, సీత పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరమే..

ముదిగొండ: విద్యార్థులు చదువుతో పాటు ఆటలాడాలని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ అన్నారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రజ్వల నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

చింతకాని: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని పాఠశాల హెచ్‌ఎం రామారావు తెలిపారు. మండలంలోని ప్రొద్దుటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు రామాయణంపై శుక్రవారం క్విజ్ పోటీలను నిర్వహించి.. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వండి

ముదిగొండ: గ్రామాల్లో కొత్తవ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ముదిగొండ సీఐ మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సెలవులకు సొంతగ్రామాలకు, బంధువుల ఇళ్లకు, విహార యాత్రలకు వెళ్లేవారు దొంగతనాల వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పోలీసుల సలహాలు, సూచలను పాటించాలని అన్నారు. అత్యవసర పరిస్థితితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని అన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



మధిర: డీటీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైరా/మధిర/ముదిగొండ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కిసాన్ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో తహసీలార్లు సునీత ఎల్జిబెత్, శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ డేవిడ్ కరుణాకర్ లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు, భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైరా టౌన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చింతలపు రామారావు, నాయకులు వెంకటకృష్ణ, భద్రయ్య, గోపాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, రమేష్, సాంబశివరావు, కోటేశ్వరావు, నాగేంద్రబాబు, బీజేపీ మండలాధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి

తల్లాడ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన రైతు వ్యతిరేఖ, నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ.. తల్లాడలో రైతు సంఘాల నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. నల్లచట్టాల జీవో ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం దొడ్డా కృష్ణయ్య భవనంలో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి మోహన్‌రావు, రామలింగేశ్వరరావు, కృష్ణయ్య, నన్నే సాహెబ్, చెన్నయ్య, వెంకటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోనకల్: రైతు సంఘం జాతీయనేత దల్లేవాల్ డిమాండ్లను అమలుచేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో నిరాహారదీక్ష చేస్తున్న ఆయన ప్రాణాలను కాపాడాలని కోరుతూ.. మండలంలోని లక్ష్మీపురంలో శుక్రవారం రైతుసంఘం నేత కిలారు తిరుపతయ్య స్తూపం నుంచి నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గుద్దూరు ఉమ, రాధాకృష్ణ, వెంకటనర్సయ్య, నాగేశ్వరరావు, నరేష్ రైతులు పాల్గొన్నారు.



బోనకల్: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న రైతుసంఘం నాయకులు

దక్షిణ భారతదేశస్థాయి సైన్స్‌ఫేర్‌కు బీఆర్‌పురం విద్యార్థులు

ఏన్కూరు: దక్షిణ భారతదేశస్థాయి సైన్స్‌ఫేర్‌కు మండలంలోని బురదరాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈ నెల 7 నుంచి 9వరకు జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో జెడ్పీ పాఠశాల విద్యార్థులు కె.మహిమ, ఎస్.శ్రావణిలు గణిత విభాగంలో, విజువలైజింగ్ మ్యాథ్స్ పేరిట ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించారు. వీరి ఎగ్జిబిట్ జనవరి 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరుగు దక్షిణ భారతదేశస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైంది. దీంతో విద్యార్థులు, గైడ్ టీచర్లు సాగి సుజాత, పొట్ట రామారావు లను.. ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విజయశ్రీ, శ్రీనివాసరావు, భారతి, నరేష్, నాగేశ్వరావు, భావ్‌సింగ్‌లు అభినందించారు.



విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందిస్తున్న దృశ్యం

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు, రంగవల్లులు, బొమ్మల కొలువులు నిర్వహించారు. పలు చోట్ల విద్యార్థులకు ముగ్గులపోటీలు నిర్వహించి.. బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



ఏన్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



ఎర్రుపాలెం: ముగ్గుల వేసిన చిన్నారులతో నిర్వాహకులు